గురువారం 6 జూలై 2023 నమస్తే తెలంగాణ





అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

అడ్డగుట్ట, జూలై 5 : విద్యార్థులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. మెట్టుగూడ విజయపురి కాలనీలోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు భద్రత, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాధాన్యత, ట్రాఫిక్ నిబంధనలు, ఉల్లంఘనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. రోడ్డుపై వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ..విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్న ఘటనలు నిత్యం చూస్తునే ఉన్నామన్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప, లాలాగూడ ఎస్ఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ వికారుద్దీన్, ఏఎస్ఐ వీరమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.